## సమావేశాలను వీడియో తీయాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకుడు అభిషేక్ దేవల్



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు అభిషేక్ దేవల్

నారాయణపేట, నవంబర్ 4: రాజకీయ సమావేశాలను తప్పని సరిగ్గా వీడియో కవరేజ్ చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు అభిషేక్ దేవల్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ, వీడియో సర్వేలైన్స్ టీంలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాత్రి వేళల్లో తనిఖీల సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కంట్రోల్ రూంను సంప్రదించాలన్నారు. సమావేశాలు, ఇంటింటి ప్రచారాలను వీడియో తీసే సమయంలో అభ్యంతరాలు వస్తే వారికి ఎన్నికల నిబంధనలు వివరించి కవరేజ్ చేయాలన్నారు. సమావేశాల సమయంలో భోజన సదుపాయాలు, సమావేశ ఏర్పాట్లను పరిశీలించి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఉంటే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద కేసులు నమోదు చేయాలన్నారు. తనిఖీ సమయంలో ప్రాంతాల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ, వీడియో సర్వేలైన్స్ అధికారులు మాట్లాడుతూ కంట్రోల్ రూంకు వచ్చిన ఫిర్యాదులను అనుసరించి క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించడం జరుగుతుందని, రూ.50వేల కన్న ఎక్కువ డబ్బు తరలిస్తూ పట్టుబడితే పంచనామా నిర్వహించి ఎస్‌హెచ్‌వోకు అందజేయడం జరుగుతుందని వివరించారు. సమావేశంలో కలెక్టర్ శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని వివరిస్తే విజయం మనదే..

- అమ్ముడు పోయే ప్రజాప్రతినిధులు, నాయకులను పట్టించుకోవద్దు
- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

మద్దూర్ (కొత్తపల్లి) నవంబర్ 4: బీఆర్ఎస్ అధినేత , సీఎం కేసీఆర్ పేద ప్రజల అభివృద్ధి కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నాయకులు,కార్యకర్తలకు సూచించారు. శనివారం మద్దూర్ మండల కేంద్రాంలోని షాగార్డెన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల లోపాలను తెలియజేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు కళ్లకు కట్టేలా వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీ అందించేందుకు కృషి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు 25 రోజులు అలసి పోకుండా ప్రచారంలో దుకుడు పెంచాలని సూచించారు. అలాగే అమ్ముడు పోయే నాయకులను విస్మరించాలన్నారు. కార్యకర్తలు ప్రజలే నా బలమన్నారు. నేను చేసిన మంచే నన్ను కాపాడుతుందని, నియోజక వర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించానాన్నారు. కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సలీం,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సి.వెంకటయ్య, నాయకులు బాల్‌సింగ్, వీరారెడ్డి, వెంకట్రాములు గౌడ్, శేఖర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సలీం

### భారీ మెజార్టీతో గెలిపించాలి

కొడంగల్ నియోజ కవర్గంలో నిత్యం ప్రజలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేం దర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సలీం అన్నారు. శనివారం మండ లంలోని రేణివట్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి పట్నం నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమ పాలన

- ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి
- నారాయణపేటలో ముమ్మర ప్రచారం



పట్టణంలో కార్యకర్తలతో కలిసి ప్రచారం చేస్తున్న స్వాతి రెడ్డి

నారాయణపేట, నవంబర్ 4: సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతి రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎస్.రాజేందర్‌రెడ్డిని గెలిపించి పట్టణం మరింతగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటునందించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్ అమీరుద్దీన్, రాజేశ్వరీ, మేఘాకులకర్ణి, శిరీష, బీఆర్ఎస్ నాయకులు మహిమూద్, బుల్లెట్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

### పేట పట్టణంలో..

నారాయణపేట టౌన్, నవంబర్ 4: బీఆర్ఎస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని సీనియర్ నాయకులు తెలిపారు. శనివారం పట్టణంలోని 6, 8, 10, 11, 12, 13, 15 తదితర వార్డుల్లో నాయకులు గందెచంద్రకాంత్, వెంకట్రాములు, శివరాంరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచారని, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు.

### మరికల్ మండలంలో..

మరికల్ , నవంబర్ 4: బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని వైస్ ఎంపీపీ రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని మరికల్, మాధవరం, పెద్దచింతకుంట, తీలేరు, రాకొండ, పస్పుల, గ్రామల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామలు అభివృద్ధి చెందాయని, మరింత అభివృద్ధికై బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు, కార్యక్రమంలో ఆయా గ్రామల నాయకులు హన్మిరెడ్డి, రామస్వామి, బసంత్, ఎల్.రాములు, చంద్రశేఖర్,చేన్నకేశవులు గౌడ్, పుల్లయ్యగౌడ్,బాలస్వామి, వీరారఘువరెడ్డి, రాజులయ్య, మల్లేష్, సత్యం, అశోక్‌కుమార్, గాదం మల్లేశ్, రాజేశ్వర్ రెడ్డి, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

### ధన్వాడ మండలంలో..


ధన్వాడ, నవంబర్ 4 : నారాయణ పేట నియో జకవర్గం అభివృద్దే ధ్యేంగా పని చేస్తున్న ప్రజా నేత ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డికి పట్టం కట్టాలని ధన్వాడ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు , మాజీ జెడ్పీటీసీ ఎం.వెంకట్‌రెడ్డి కోరారు. శనివారం జయరాంతండాలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ధన్వాడ మండల అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తూ్తన్న ఎమ్మెల్యేకు ప్రజలు మరో సారి పట్టం కట్టాలని కోరారు. అలాగే మండలంలోని మందిపల్లి, కిష్టాపూర్, కొండాపూర్, గున్మక్ల గ్రామల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోవింద్‌నాయక్, కళాప్ప, నాగిరెడ్డి,లక్ష్మారెడ్డి,వెంకట్ రెడ్డి,లక్ష్మణ్‌రావు ,రాహసింగ్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

### దామరగిద్దలో..


దామరగిద్ద, నవంబర్ 4:మండల కేంద్రంతో పాటు కందెన్ పల్లి, మద్దెలబీడు, గడిమున్‌కన్‌పల్లి, బాపన్‌పల్లి, ముస్తాపేట, ఉడ్మల్‌గిద్ద గ్రామాలలో కారు గుర్తుకు ఓటు వేయాలని శనివారం కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో 5 గ్రూపులు ప్రతి గడపకు తిరిగి తెలంగానా ఏర్పటు అనంతరం జరిగిన ప్రగతి, సంక్షేమ పథకాలు గురించి వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ముస్తాపేటలో రెండు టీములు గడిమున్‌కన్‌పల్లి గ్రామంలో బాపన్‌పల్లిలో, కందెన్‌పల్లిలో ఐదు మంది గ్రూపులుగా ఏర్పడి ప్రచారం నిర్వహించారు. మద్దెలబీడు గ్రామంలో మాజీ సర్పంచ్ బాలప్ప, ప్రస్తుత సర్పంచ్ కొత్త వెంకటప్ప కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సోషల్ మీడియా అంజిపుట్టి, మాజీ ఎంపిటిసి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### కోయిలకొండలో..

కోయిలకొండ, నవంబర్ 4:నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని పేట సమన్వయ కర్త ఎస్.రవీందర్‌రెడ్డి తెలిపారు.శనివారం మండలంలోని బండమీదితండా,పాతర్లగడ్డతండా తదితర గ్రామాలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని మల్కాపూర్, గార్లపాడ్, కేశ్వాపూర్, కొతలాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



మరికల్ మండలంలో..



దామరగిద్ద మండలంలో..



కోయిలకొండలో..